## మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి ఘన నివాళులు



నరసరావుపేట, ప్రజాపాలన ప్రతినిధి: పట్టణం లోని పల్నాడు రోడ్డు లో గల మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించిన మాలమహానాడు రాష్ట్ర కమిటీ మరియు నియోజక వర్గ కమిటీ ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు గోదా జాన్పాల్ పాల్గొని మాట్లాడుతూ ఈ దేశంలో సామాజిక సాంఘిక విప్లవ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే గారని ఆయన చిన్న వయస్సు నుండి అంటరానితనాన్ని అస్పృశ్యతను ఎదుర్కొన్న తాను నిరంతరం వాటిని రూపుమాపే దిశగా, ఈ సమాజంలో పురుషులతో సమానంగా కలిగిన మహిళలు అభివృద్ధి చెందాలంటే విద్య ద్వారా మాత్రమే అభివృద్ధి చెందగలరని తన భార్య సావిత్రి భాయి పూలే ని చదివించి 1848 లోనే మొట్టమొదటి పాఠశాలను ఏర్పరచిన మహనీయుడని అంతేకాక వితంతువులకు సామాజిక భవనాన్ని ఏర్పాటు చేసి ఈ సమాజంలో మహిళలు అభివృద్ధి చెంద గలిగితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని అటువంటి మహనీయుని వర్ధంతి జయంతులను పురస్కరించుకుని ప్రభుత్వం ఆయన విగ్రహానికి దండలు వేసి నివాళు లు అర్పించటము మాత్రమే కాక ఆయా గ్రామాలలో అంబేద్కర్ మరియు పూలే గారుల పేర్ల మీద లైబ్రరీలు ఏర్పాటు చేసి వారి జీవితచరిత్రలను ప్రతిఒక్కరూ తెలుసుకునేలాగా ప్రభుత్వం కృషి చేయాలని అప్పుడే వారికి సరైన ఘన నివాళులని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం సత్యశోధక్ సమాజ్ ను ఏర్పాటు చేసి అన్ని కులాలు మతాలు దీనిలో చేరవచ్చని సమ సమానత్వాన్ని చాటిన మహనీయుడని గోదా జాన్పాల్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట మండల అధ్యక్షులు ముచ్చు బ్రహ్మం, మాలమహానాడు నాయకులు సాతులూరి బసవయ్య, మండాది ప్రభుదాసు, మెడబలిమి సాంబా,చావా సామెలు, అనిల్, వెంకట్ ,జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు వెడల్పు కోరుతూ తెదేపా నేతల వినతిపత్రం



నరసాపురం, నవంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి) : పట్టణంలోని 31వ వార్డు చినమామిడిపల్లిలో ఉన్న రైల్వే గేటును శాశ్వతంగా మూసివేయనున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయంగా నిర్మిస్తున్న చినమామిడిపల్లి నుంచి స్టేషన్ పేట రోడ్డుమార్గంలో కొన్ని ప్రమాదకర మలుపులు ఉన్నాయని వాటివలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆమార్గంలో భారీ వాహనాలు వెళ్లే విధంగా మలుపుల వద్ద రోడ్డును వెడల్పు చేయవలసిందిగా కోరుతూ నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో తెదేపా నేతలు ఆదివారం నరసాపురం రైల్వే స్టేషన్ సూపరింటెండెంటుకు మెమోరండం అందజేసారు. ఈ కార్యక్రమంలో 31వ వార్డు కౌన్సిలర్ పాలూరి బాబ్జి, పట్టణ తెదేపా అధ్యక్షుడు జక్కం శ్రీమన్నారాయణ, మాజీ వైస్ చైర్మన్ పొన్నాల నాగబాబు, పట్టణ బీసీసెల్ అధ్యక్షుడు పెంద్ర శ్రీను, బీసీసెల్ ప్రధాన కార్యదర్శి కొప్పాడి సత్యనారాయణ, పట్టణ మహిళా అధ్యక్షురాలు కొలచన పద్మ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ చల్లా పద్మావతి, మల్లాడి మూర్తి, తాడినాడ రమేష్, దేశెట్టి సత్యనారాయణ, తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ, కొల్లాటి శ్రీనివాస్, సంసాని నరసింహమూర్తి, బళ్ళ నాగేశ్వరరావు, రేపూరి సూర్య, పాలూరి నరసింహారావు, నక్కా ఆనందబాబు, పెద్దసింగు గౌరీశంకర్, మట్టా రాజు, కోరాడ పాపారావు, గోడి సత్యనారాయణ, యార్లగడ్డ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమం



గన్నవరం, ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 28 : గన్నవరంలోని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే గారి వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పలువురు ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు.

## సుశీలమ్మ ఉత్తరక్రియలు బీదా మస్తాన్ రావు



కావలి, నవంబర్ 28 ప్రజాపాలన ప్రతినిధి: ఆదివారం హైదరాబాద్ లో నెల్లూరు యం.పి. ఆదాల ప్రభాకర్ రెడ్డి మాతృమూర్తి సుశీలమ్మ ఉత్తర క్రియలలో వైసిపి నేత బీద మస్తాన్ రావు, సీనియర్ పాత్రికేయులు జయప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## జ్యోతిబా పూలే వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన తెలుగుదేశం పార్టీ నాయకులు



సత్తెనపల్లి, నవంబరు 28 ప్రజాపాలన ప్రతినిధి: లిజోతిబా ఫూలే అని పిలువబడే జ్యోతిరావు గోవిందరావు ఫులే (1827 ఏప్రిల్ 11 - 1890 నవంబరు 28) ఒక భారతీయ సామాజిక కార్యకర్త, మేధావి, కుల వ్యతిరేక సామాజిక సంస్కర్త, మహారాష్ట్రకు చెందిన రచయిత. అతను కులం పేరుతో తరతరాలుగా, అన్నిరకాలుగా అణచివేతకుగురెట్కన బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీయుడు జ్యోతిబా పూలే భారతదేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా కోట్లాది ప్రజానీకం కోసం, పేద, అణగారిన, అంటరాని ప్రజల హక్కుల కోసం పోరాడాడు. సతీమణి సావిత్రి బాయి పులేతో కలిసి ప్రతి ఒక్కరికి విద్య, బాల్యవివాహాల నిర్మూలన, మహిళలకు విద్య, బడుగు బలహీన వర్గాల విద్య చైతన్యం అనేక సంస్కరణలు తీసుకు వచ్చిన మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా వారికి ఘనమైన నివాళులు.అంటరానితనం స్త్రీలకి విద్యా ఆవసరం అని 18వ శతాబ్ధంలోనే గ్రహించి దానికోసం తన కుటుంభంతో సహా కృషి చేసిన మహనీయుడు, నవయుగ వైతాళికుడు మహాత్మ జ్యోతిరావు పూలే కు ఘననివాళి. పూలే గారిని నేటి యువత ఆదర్శంగా తీసుకొని నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ కోడెల శివప్రసాద్ గారి కార్యాలయంలో పూలే గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన తెలుగుదేశం పార్టీ నాయకులుఈ కార్యక్రమంలో నరసరావుపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు సయ్యద్ పెద్ద కరిముల్లా, నరసరావుపేట పార్లమెంటు అధికార ప్రతినిధి పూజల వెంకట కోటయ్య , సత్తెనపల్లి పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ వలి, రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి కోమటి నేని శ్రీనివాస రావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ అబ్దుల్లా, పోతుగంటి నరసింహారావు, రాంబోబుడే, కొల్లి నాగమల్లేశ్వరరావు, గుర్రం వెంకటేశ్వరరావు, బండారు నాగరాజు, పురుషోత్తం నాయక్, కిరణ్ నాయక్, కల్లూరి చంద్ర శేఖర్, ఎం వెంకటేశ్వర్లు, గాలి ఆంజనేయులు, చిన్నబోయిన వెంకట రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## రద్దు చేసిన సంక్షేమ పథకాలను తిరిగి పునరుద్ధరణకై త్వరలో రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమాలు



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి నాయకత్వం లో ఏర్పడిన ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీల రాజ్యాంగ బద్ధ సంక్షేమ పథకాలను రద్దు చేయడాన్ని నిరసిస్తూ తిరిగి పునరుద్ధరణకు ఐ ఎల్ పి పార్టీ , ఎ బి ఎస్ పార్టీ ,ఎ ఐ డి ఆర్ ఎఫ్ లు గత 3 నెలలుగా రాష్ట్ర వ్యాప్త సదస్సులు నిర్వహించి ,ఈ రోజు 28.11.2021 న విజయవాడలో రైల్వే ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల కార్యాలయంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ ల వద్ద ఆందోళన చేపట్టేందుకు జె ఎ సి ఏర్పాటు,తదితర కార్యాచరణల పై చర్చించేందుకు ముఖ్య నేతల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది..ఈ సమావేశం లో మద్దు అంకయ్య ఐ ఎల్ పి పార్టీ జాతీయ అధ్యక్షులు,పంతగాని రమేష్ ఎ బి ఎస్ పార్టీ అధ్యక్షులు ,ఎం. వినయప్రకాశ్ ఎ ఐ డి ఆర్ ఎఫ్ కార్యదర్శి.పిల్లి శ్యామ్ పెరియార్ అంబేద్కర్ పూలే దళిత అభ్యుదయ సంగం అధ్యక్షులు పాల్గొని చర్చించారు. తదుపరి సమావేశం డిసెంబర్ రెండవ వారం లో నిర్వహించాలని తీర్మానం చేయడమైనది.

## అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే



ఉయ్యూరు,ప్రజాపాలన ప్రతినిధి : సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త మానవతావాది మహాత్మా జ్యోతిబా పూలే అని దళిత ఐక్య వేదిక వ్యవస్థాపకులు పినమాల నాగ కుమార్ అన్నారు .భారత దేశ మొట్టమొదటి సామాజిక విప్లవకారులు మహాత్మా జ్యోతిబా ఫులే 131వ వర్ధంతిని దళిత ఐక్య వేదిక మానవతా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రముఖ న్యాయవాది సదర్ల ప్రసాద్ ఆఫీస్ నందు ఘనంగా నిర్వహించారు. ముందుగా మానవతా స్వచ్ఛంద సంస్థ ఉయ్యూరు అధ్యక్షుడు తిరుమలశెట్టి శ్రీనివాసరావు (వాసు) మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్ బళ్ళారి చిట్టిబాబు ఫులే గారి చిత్రపటముకు ఫ్లుల మాలతో నివాళులు అర్పించారు ,దళిత ఐక్య వేదిక వ్యవస్థాపకులు పినమాల నాగ కుమార్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు విద్యా ఆవస్యకత గురించి చాటి చెప్పటమే కాక బాలికల విద్యని ప్రోత్సాహించిన మహనీయుడు అని కొనియాడారు . ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ లు మర్రెడ్డి రమేష్ రెడ్డి ,మ్షెవ్వా శ్రీనివాసరెడ్డి , ప్రముఖ న్యాయవాది సదర్ల ప్రసాద్ ,దళిత నాయకులు మట్టా జగజీవన్ రావు(జగన్),కొక్కిలిగడ్డ ప్రదీప్ ,హుస్సేన్ ,పొట్నూరి పండు ,అమర రాఘవ ,కోలా శివాజీ ,గంటా రాంబాబు తదితరులు పాల్గొన్నారు .

# కార్మిక ఇన్సూరెన్స్ కార్డులు పంపిణీ



నరసాపురం, నవంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురం మండలం యర్రంశెట్టి వారిపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని తెలగంశెట్టి వారిమెరక న్యూలువద్ద ఆదివారం గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ యర్రంశెట్టి త్రినాథ వెంకటనరసింహారావు (బాబులు) ఈశ్రమ కార్మిక ఇన్సూరెన్స్ కార్డులను పంపిణీ చేశారు. ఈకార్డులు పొందిన వ్యక్తులు సాధారణ మరణానికి రూ.లక్ష రూపాయలు, ప్రమాదవశాత్తు మరణించిన వారికి రెండు లక్షలరూపాయలను కేంద్రప్రభుత్వం తక్షణం ఇవ్వడం జరుగుతుందని ఈపథకంలో నెలకి అరవై రూపాయలు చెల్లించినవారికి 59 సంవత్సరముల తరువాత మూడు వేల రూపాయల పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. శాశ్వత గృహపథకం కింద పదివేల రూపాయలు చెల్లించిన శాశ్వత గృహహక్కు డాక్యుమెంట్ ఇవ్వడం జరుగుతుందని ఆయన వివరించారు. గృహనిర్మాణం, మంచినీటి సరఫరా, శానిటేషన్, తడిచెత్త పొడిచెత్త, నవరత్నాల పథకాల గురించి ఆయన గ్రామస్తులకు వివరించారు. వాలంటరీ వ్యవస్థ పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తెలగంశెట్టి వాసు, పిట్టా రామారావు, తెలగంశెట్టి వెంకటేశ్వరరావు, రుద్ర రాంబాబు, గ్రంధి జగపతి, గ్రామ పెద్దలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## వనసమారాదన పేరుతో ఏరులై పారిన తెలంగాణా మద్యం

కంచికచర్లనవంబర్28 (ప్రజాపాలనప్రతినిధి)కార్తీక మాసం చివరి రోజులు కావటంతో ఆదివారం కార్తీక వన సమారాధన పేరుతో జనం యాత్రీకులు ఉత్సా హంగా ఉల్లాసంగా గడిపారు. ముఖ్యంగా కంచికచర్ల మండలం పరిధిలో గల కీసర సమీపంలోని మామిడి తోటల్లో, గొట్టుముక్కల పరిధిలో గల అటవీ ప్రాంతం లో జలపాతాల వద్ధ , మద్దులమ్మ చెరువు సమీపం లో కార్తీక వన సమారాధన కు వచ్చిన యాత్రీకులతో క్రిక్కిరిశాయి. విజయవాడ పరిసర ప్రాంతాలతో పాటు కంచికచర్ల,వీరులపాడు, నందిగామ ప్రాంతాల నుండి అయా సామాజిక సంఘాలు, ఉద్యోగస్తులు, యువకు లు విడివిడిగా, గ్రూపుల సమూహంతో వన్ సమారా ధన కార్యక్రమంలో పాల్గొన్నారు. వన్ సమారాధన కు ముందుగా మహిళలు ఉసిరి చెట్టుకు ప్రత్యేకపూజలు నిర్వహించారు.అనంతరం వివిధ సాంస్కృతిక కార్య క్రమాలు నిర్వహించారు. ఆటపాటలతో ఆ ప్రాంతం అంతా సందడి వాతావరణం నెలకొంది. గొట్టుముక్క ల సమీపంలో గల మద్దులమ్మ గుడిలో ప్రత్యేక పూజ లు నిర్వహించారు. అటవీ ప్రాంతంలో గల జలపాతం వద్ద పిల్లలు, పెద్దలు ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపా రు. మధ్యాహ్నం సమయంలో అన్నిరకాల వంటకాల తో వనభోజనాలు ఏర్పాటు చేశారు.కార్తీక వన స మారాధన పేరుతో నిర్వహించిన వనభోజనాలల్లో తెలంగాణా మద్యం ఏరులై పారింది. ఆదివారం మం డల పరిధిలోని కీసర మామిడి తోటల్లో కార్తీక వన సమారాధన పేరుతో వందలాది మంది యాత్రికులు ఉదయం నుండి సాయంత్రం వరకు ఉత్సాహంగా ఉ ల్లాసంగా గడిపారు. ఈ సమయంలో పలువురు యు వకులు తెలంగాణ నుండి తీసుకువచ్చిన మద్యం సే వించారు. తెలంగాణ మద్యం ఆంధ్ర ప్రాంతం వైపు రా కుండా నివారించేందుకు జిల్లా పోలీసు అధికారుల పర్యవేక్షణలో బోర్డర్ చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసినప్ప టికీ ప్రతి రోజు వందలాది కేసుల తెలంగాణ మద్యం అక్రమంగా రవాణా జరుగుతూనే ఉంది. ఆదివారం వన సమారాధన పేరుతో నిర్వహించిన వనభోజనా లు ల్లో కీసర మామిడి తోటల్లో యువకులు పెద్ధ ఎ త్తున సేవించిన తెలంగాణ మద్యం ఉ దాహరణ గా చెప్పుకోవచ్చు. బోర్డర్ చెక్ పోస్ట్ లు దాటి ప్లతి రోజు వందలాది కేసుల తెలంగాణ మద్యం అక్రమ రవాణా అవుతుందనే దానికి ఇదే నిదర్శనమని పలువురు అంటున్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో పడిపూజ



కావలి, నవంబర్ 28, ప్రజాపాలన ప్రతినిధి: అయ్యప్పస్వామి అంబలం పడిపూజ భక్తిశ్రద్ధలతో అయ్యప్ప శరణాల తో ,మణికంఠ స్వామి పూజకు అయ్యప్ప స్వాములు శివయ్య. గోవిందా. భవాని స్వాములు మాల ధరించిన స్వాములు అందరూ అయ్యప్ప స్వామి భజన కు రావలని స్వామి ప్రసాదం స్వీకరించి స్వామి కృపకు పాత్రులు కాగలరని వైకాపా సీనియర్ నేత మహేంద్ర యాదవ్ స్వామి తెలిపారు.

## మీకోసం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే కు నివాళులు



కావలి, నవంబర్ 28, ప్రజా పాలన ప్రతినిధి: నవయుగవైతాళికుడు, సమసమాజ నిర్మాణ ఆశయ సాధకుడు,కుల నిర్మూలన పోరాట యోధుడు, సాంఘీక సంస్కర్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,నేటి సమాజానికి ఆదర్శజ్యోతి మహాత్మ జ్యోతి రావు పూలే 129 వర్ధంతి సంధర్భంగా 'మీకోసం'స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, దిలీప్ కుమార్ రాయపాటి ఆధ్వర్యంలో యండి.అజామ్ తదితరులు కావలి ట్రంక్ రోడ్డులోని పూలే విగ్రహానికి పూలధారణతో ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సంధర్భంగా దిలీప్ కుమార్ రాయపాటి మాట్లాడుతూ సమసమాజ నిర్మాణానికి, పూలేను ఆదర్శంగా తీసుకొని,ఆయన చదువుకు ఇచ్చిన ప్రాధాన్యతను గుర్తించి,భారతదేశం అన్ని రంగాల్లో రాణించాలటే అందరూ చదవాలి, అందరూ ఎదగాలి అనే భావనను కలిగి వుండాలని తెలిపారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు



కావలి, నవంబర్ 28, ప్రజా పాలన ప్రతినిధి: మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా కావలి పట్టణ ట్రంక్ రోడ్డులోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ వర్షాన్ని కూడా లెక్కచేయకుండా పూలె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే కులం పేరుతో తరతరాలుగా అణచివేతకు గురౌతున్న బడుగు, బలహీనవర్గాల ప్రజలకు అండగా నిలిచారని, అందరికీ చదువు ఎంతో అవసరమని పాఠశాలలను రూపొందించుట, స్త్రీలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీయులని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, గుత్తికొండ కిషోర్, కార్యకర్తలు పాల్గొన్నారు.






# సి .పి.యం. మహా సభ

గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 28: బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్ లో సి .పి.యం.కృష్ణాజిల్లా మహా సభలో, విజయవాడ రూరల్, గన్నవరం, ఉంగుటూరు, గుడివాడ, నందివాడ మండలాల నుండి సిపిఎం నాయకులు, కార్యకర్తలు వందల సంఖ్య లో హనుమాన్ జంక్షన్లో కధం తొక్కారు. ఈ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఉ మామహేశ్వరరావు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే ఆదర్శనీయులు.. వైసీపి పట్టణ అధ్యక్షుడు గొర్ల



గుడివాడ : స్థానిక శరత్ థియేటర్లోని వైకాపా కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే 131వ వర్ధంతిని నిర్వహించారు. తొలుత జ్యోతిరావ్ పూలే చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైకాపా పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సంఘ సంస్కరణలకు, దళితుల హక్కుల పరిరక్షణకు ఎంతగానో కృషి చేశారన్నారు. సమాజంలో అగ్రకులాల వారి బానిసలుగా బతుకుతున్న కింది కులాల వారిలో చైతన్యం కలిగించిన వ్యక్తి పూలే అని అన్నారు. విద్యకు అయన చూపిన మార్గం వల్లే నేటి తరాలకు బాసటగా నిలిచి ఎంతో మంది ఉన్నత విద్యను అభసిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ నగుళ్ళ సత్యనారాయణ, మాదాసు వెంకటలక్ష్మి అల్లం రామ్మోహనరావు, వెంపటి సైమన్, రేమల్లి నీలాకాంత్(పసి), చుండూరు శేఖర్, బాజీ, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## డోకిపర్రు మహాక్షేత్రంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం



గుడివాడ : గుడ్లవల్లేరు మండలం డోకిపర్రు గ్రామంలోని మహాక్షేత్రంలో వేంచేసి ఉన్న శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి షష్టమ సాలకట్ల బ్రహ్మోత్సవాలు ఆదివారం అత్యంత వైభవోపేతంగా ప్రారంభం అయ్యాయి. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు పి.వి కృష్ణారెడ్డి, సుధా దంపతులు, పర్యవేక్షకులు పి.పి రెడ్డి, రమా దంపతులు, నిర్వాహకులు పి.వీరారెడ్డి, విజయలక్ష్మి, కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయభాస్కరమ్మ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉత్సవాల ప్రారంభ సూచకంగా ఆలయంలోని ఉత్సవ మూర్తులకు వేద పండితులు విశేష స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఉత్సవాల తోలి రోజు స్నపన తిరుమంజనం, సేనాధిపతి ఉత్సవం, అంకురారోపణ, వాహనం (తిరుచ్చి), పల్లకీ సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, డోకిపర్రు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శాంతి నిమిత్తం అన్నదానం



గుడివాడ : స్థానిక కొత్తపేటలో వేంచేసియున్న శ్రీ విజయదుర్గ అమ్మవారి దేవస్థానంలో శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా ముగియడంతో శాంతి నిమిత్తం ఆదివారం భారీ అన్నసమారాధనను నిర్వహించారు. వైసీపి జిల్లా నాయకులు మండలి హనుమంతరావు, పద్మావతి దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి సమారాధనను ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మహిమాన్వితమైన శ్రీ విజయదుర్గ అమ్మవారి దేవస్థానంలో ఘనంగా జరుగుతున్న అన్నసమారాధన కార్యక్రమాల్లో పాల్గొనడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, అల్లం రామ్మోహనరావు దేవస్థాన భక్త బృందం సభ్యులు, కొత్తపేట యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు హెక్టారుకు రూ.50వేల నష్టపరిహారం తక్షణమే చెల్లించాలి: మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు డిమాండ్



చిలకలూరిపేట: (ప్రాజపాలన ప్రతినిధి)పత్తి మిర్చి తదితర పంటలు నష్టపోయిన ప్రతి రైతుకు హెక్టారుకు రూ 50వేల నష్టపరిహారం ప్రభుత్వం వెంటనే చెల్లించాలని మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు డిమాండ్ చేశారు. గుంటూరు జిల్లా నాదెండ్ల యడ్లపాడు మండలాల లోని చిరుమామిళ్ల జంగాలపల్లి సొలస తదితర గ్రామాలలో దెబ్బతిన్న పంటలను రాష్ట్ర తెలుగురైతు అధ్యక్షులు శ్రీనివాసరెడ్డితో కలిసి ఆదివారం పరిశీలించి రైతులతో మాట్లాడారు. ప్రత్తిపాటి మాట్లాడుతూ రాయలసీమ జిల్లాలలో వరదతో పంటలు పూర్తిగా రైతులు నష్టపోగా, మిగిలిన ప్రాంతాలలో మిర్చి బొబ్బర తెగులు తో, పత్తి గులాబీ రంగు పురుగు తో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని రైతులతో మాట్లాడి వివరించారు. మిర్చి ఎకరాకు ఇప్పటివరకు రూ 70 వేల నుంచి లక్ష రూపాయల వరకు రైతులు పెట్టుబడి పెట్టారని, పత్తి ఎకరాకు రూ 50 వేల నుంచి రూ 70 వేలు ఖర్చు చేశారని తెలిపారు. రాష్ట్రంలో పరిస్థితి ఇలా ఉంటే సీఎం జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లి రాజప్రసాదం నుంచి బయటికి రాకుండా, తాను వస్తే రైతులు నష్టపోతారని చెప్పడం తప్పించుకునే మార్గం తప్ప మరొకటి కాదన్నారు. ఇప్పటికైనా న వరదలతో దెబ్బతిన్న ప్రాంతాల్లో క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేసుకొని అక్కడి ప్రజలకు, రైతులకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపై ఉందన్నారు. మరలా వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండి అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తడిసిన ధాన్యం రైతుల నుంచి వెంటనే కొనుగోలు చేయాలన్నారు. వరి వేయవద్దని చెబుతున్న ప్రభుత్వం ఏ పంట వేయాలో ఇంతవరకు వ్యవసాయ అధికారులు రైతులకు సూచనలు ఇవ్వలేదన్నారు. చేతగాని అసమర్ధత ప్రభుత్వం వలనే ప్రజలందరూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నష్ట నివారణ చర్యలు చేపట్టి వరద ప్రాంతాలలో ప్రజలు, రైతులను ఆదుకోవడంతో పాటు పంట నష్టం నమోదు చేసి రైతులకు వెంటనే పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



**చేతగానితనం తోనే..**

అధికార వైకాపా ప్రభుత్వ చేతగానితనం తో రాష్ట్రంలోని 13 జిల్లాలలో ప్రజల జీవనం అస్తవ్యస్తంగా మారిందని రాష్ట్ర తెలుగురైతు అధ్యక్షులు ఎం శ్రీనివాసరెడ్డి విమర్శించారు. ఇప్పటికైనా సీఎం జగన్ మోహన్ రెడ్డి అక్రమ సంపాదనకు ఫుల్ స్టాప్ పెట్టి కష్టాల్లో ఉన్న రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన ప్రతి రైతుకూ ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వడంతోపాటు ఇన్సూరెన్స్ అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు.

## ఘనంగా పూలే 131వ వర్ధంతి వేడుకలు



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : భారతదేశంలో గొప్ప దార్శనికుడిగా, సంఘ సంస్కర్తగా, సామజిక తత్వవేత్తగా సమసమాజ స్థాపనకై అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి మహాత్మా జ్యోతిరావు ఫూలే అని వలువురు వక్తలు పేర్కొన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు విజయవాడ మూడు నియోజకవర్గాల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉడ్ పేటలోని బూదాల వారి సెంటర్, శిఖామని సెంటర్, గిరిపురం సెంటర్, ఎర్రకట్ట ప్రాంతాల్లో మహాత్మా జ్యోతిరావు పూలే 131వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ కృష్ణాజిల్లా ఇంచార్జ్ ఉడుముల బుజ్జి, నగర కన్వీనర్ మద్దిరాల వినోద్ కుమార్, సొంగా రాజువర్మ, బాబు మాట్లాడుతూ పూలే బడుగు, బలహీన ప్రజలకు, ముఖ్యంగా స్త్రీ జాతికి విద్యనందించడంలో రాజీలేని కృషి చేసిన మహాత్ముడని అన్నారు. స్త్రీలకు విద్య చాలా ముఖ్యమని గ్రహించి తన భార్య సావిత్రి భాయ్ పూలే కి విద్యను నేర్పి తన ఇంటినే పాఠశాలగా మార్చి తద్వారా స్త్రీలందరికి విద్యనందించారని కొనియాడారు. స్త్రీ పురుషుల్లో స్త్రీలే ప్రకృతిపరంగా ఆధిపత్యం కలవారని, ఎవరైనా అందరి రుణం తీర్చవచ్చుకాని, జన్మనిచ్చిన తల్లి రుణం ఎన్నటికీ తీర్చుకోలేమన్నారు. అంతేకాక బడుగులు బానిసలుగా ఉండడానికి బ్రాహ్మనీయ దోపిడీ, అణచివేత, వివక్షలను అర్ధంచేసుకోకపోవడం, అందుకు చదువులేకపోవడమే మూలమని పూలే గ్రహించి తన జీవితం మొత్తం కూడా విద్యావ్యాప్తికే దారపోసిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. పూలే కేవలం శూద్ర వర్ణాల్లో అణచివేతకు గురైనా కులాల ప్రజలకు పక్షాన పోరాడటమే కాకుండా అగ్రవర్ణ వితంతువుల పునర్వివాహనికి గొప్ప కృషి చేసారని వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి మరియు విజయవాడ తూర్పు నియోజకవర్గం ఇంచార్జ్ బాబురావు బూదాల, ఉపాధ్యక్షుడు తడికమల్ల వెంకటేశ్వరరావు, సెంట్రల్ నియోజకవర్గం ఇంచార్జ్ కిక్కిరిగడ్డ స్టాలిన్, ఉపాధ్యక్షుడు మాణిబాబు, మహేష్, పశ్చిమ నియోజకవర్గం ఇంచార్జి శీలం వినాయ్ కుమార్, ఉపాధ్యక్షులు దూలం రాము పార్టీ నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొని పూలే కి ఘన నివాళులు అర్పించారు.

# ఆర్యవైశ్యులు సామాజిక శాంతికాంక్షకులు



సత్తెనపల్లి, నవంబరు 28 ప్రజాపాలన ప్రతినిధి: సమాజం సమస్తం శాంతివంతంగా వరిఢవిల్లాలని ఆకాంక్షించేవారే ఆర్యవైశ్యులని శాసనసభ్యులు అంబటి రాంబాబు పేర్కొన్నారు. ఆదివారం ముప్పాళ్ల మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్యవైశ్యుల 21వ వనసమారాధన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆంబటి మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఆర్యవైశ్యులు తక్కువ సంఖ్యలో ఉన్నారని, పట్టణంలో మాత్రమే అధిక సంఖ్యలో ఉండటంతో అక్కడ మున్సిపల్ చైర్మన్గా చల్లంచర్లకు అవకాశం కల్పించామన్నారు. ఎన్నికలకు ముందే ప్రకటించి, ఘన విజయం సాధించామన్నారు. ప్రభుత్వం కూడా యల్లంపల్లి శ్రీనివాసరావుకు మంత్రి వర్గంలో చోటుకల్పించి ,మీ అందరికీ ఇష్టమైన దేవాదాయశాఖను ఆయనకు కేటాయించిందన్నారు. అన్ని వర్గాలకు అవకాశాలు కల్పిస్తున్నామని, సామాజిక సమతుల్యతను పాటిస్తున్నామన్నారు. వ్యాపారాలు,సేవా కార్యక్రమాలతో పాటు ఆర్యవైశ్యులు రాజకీయంగా కూడా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గంలో గత పాలకుల మాదిరిగా వ్యాపారస్తులను వేదింపులకు గురిచేసే సంస్కృతిని లేదన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో మంచిపేరు వచ్చేలా పాలన చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సత్తెనపల్లి మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్ లు ప్రసంగించారు. అనంతరం ఎమ్మెల్యే అంబటిని మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బొండా వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, వైకాపా మండల నాయకులు ఎంజెఆర్ లింగారెడ్డి, శిరిగిరి గోపాలరావు, పోతుగంటి నరసింహారావు, పెద్దింటి వెంకటేశ్వర్లు, మాజీ మండల అధ్యక్షులు ఎస్ రామలింగేశ్వరరావు(ఎస్ రాము), మహిళలు , పెద్దలు ఉన్నారు.



కాపు వనసమారాధలో పాల్గొన్న అంబటి

మండల కేంద్రంలో సాయిబాబా ఆలయ ప్రాంగణంలో కాపు సామాజిక వర్గం నిర్వహించిన వన సమారాధన కార్యక్రమంలో అంబటి పాల్గొన్నారు. అక్కడ పాల్గొన్న వారందరినీ పేరుపేరునా పలుకరించి అభినందించారు. కాపు సామాజిక వర్గనాయకులతో మాట్లాడి వారిని ప్రోత్సహించారు. వారితో కూర్చుని సహపంక్తి భోజనంచేశారు. కార్యక్రమంలో శిరిగిరి గోపాలరావు, వెంకట స్వామి, మండల నాయకులు ఎంజెఆర్ లింగారెడ్డి, గోళ్లపాడు సర్పంచ్ గోపు అప్పమ్మ యలమంద, పత్తి అప్పారావు, మండల నాయకులు తదితరులున్నారు.





## ఘనంగా ఆర్యవైశ్య కార్తీక మాస వన సమారాధన

కారంపూడి...నవంబర్28 ప్రజాపాలన ప్రతినిధి :మండలంలోని పేటసన్నగండ్ల గ్రామం సింగరట్ల శ్రీ స్వయంభు లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం నందు ఆర్యవైశ్య కార్తీక మాస వన సమారాధన కమిటీ ఆధ్వర్యంలో కార్తీక మాస వన సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ముఖ్య అతిథులుగా అధ్యక్షులు ఆంధ్ర ప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ హుడా చైర్మన్ ముక్కల ద్వారకానాథ్ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ రేపాల శ్రీనివాసరావు ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్ ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి సాదు ప్రతాప్ ఆర్య వైశ్య ప్రముఖులు వారికి దేవాదాయ శాఖ వారు మేళతాళాలతో ఆర్యవైశ్య ప్రముఖులకు స్వాగతం పలికారు అనంతరం శ్రీ స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి నీ దర్శనం చేసుకొని అక్కడ ఉన్న చరిత్రను అర్చకులు ఆర్యవైశ్య ప్రముఖులకు వివరించారు దేవాదాయ శాఖ వారు దృశ్యాలతో సన్మానించారు ఆర్యవైశ్య కార్తీక మాస వన సమారాధన కార్యక్రమంలో భాగంగా శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు మరియు మహా అన్నదాన కార్యక్రమం నృత్యాలు ఆటల పాటలతో భక్తులు ఆనందంలో మునిగిపోయారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్తీక మాస వన సమారాధన కమిటీ మరియు ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య యువజన సంఘం భక్తులు వేలాదిగా పాల్గొన్నారు.

## వైకాపా అధికారంలోకి వచ్చాక మైనార్టీలపై దాడులు



పొన్నూరు, నవంబర్28 (ప్రజా పాలన ప్రతినిధి) :తుమ్మల చెరువు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త షేక్ సైదా పై, అదే గ్రామానికి చెందిన వైకాపా పార్టీ నాయకులు నడిరోడ్డుపై విచక్షణరహితంగా దాడి చేయడాన్ని పొన్నూరు తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ నాయకులు ఆదివారం జరిగిన సమావేశంలో ఖండించారు. ద్విచక్రవాహనంపై తుమ్మలచెరువు వెళ్తున్న సైదాను వైసిపి వర్గీయులు నడిరోడ్డుపై కర్రలతో, రాడ్లతో లతో దాడి చేసి కొట్టడాన్ని దేనికి సంకేతమని వారు ప్రశ్నించారు. వైకాపా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముస్లిం మైనారిటీలపై దాడులు జరుగుతున్నాయి .జగన్మోహన్రెడ్డి ముస్లిం వర్గాల పై దాడులు జరుగుతుంటే కనీసం చర్యలు తీసుకోవడంలో విఫలం అయ్యారు. దాడి చేసిన వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి కుటుంబానికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు పట్టణ తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహాత్మా పూలే ఆశయాలను నిజం చేస్తున్న ముఖ్యమంత్రి



పొన్నూరు, నవంబర్28 (ప్రజాపాలన ప్రతినిధి) మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిజం చేస్తున్నారని పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య పేర్కొన్నారు. పొన్నూరు పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఆదివారం జ్యోతిరావు పూలే 131వ వర్ధంతి సందర్భంగా పూలే చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, వారి విద్యాభివృద్ధికి కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అభ్యుదయ భావాలను అనుసరించి, వారి ఆశయాలను వారి మార్గాల ద్వారా సరళీకృతం చేస్తూ మనమందరం ముందుకు వెళ్లాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి భవనం పద్మలీల,మార్కెట్ యార్డ్ చైర్మన్ బోనిగల వేణు ప్రసాద్,బొద్దులూరి రంగారావు,ఆకుల వెంకటేశ్వరరావు,భవనం వంశీ రెడ్డి,గెరా కుమారి. అమిరినేని సాంబశివరావు, అంబటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి ఐకమత్యంతో ముందుకు సాగాలి



పొన్నూరు, నవంబర్28 (ప్రజా పాలన ప్రతినిధి) ముస్లింలకు సమస్యలు ఏర్పడినప్పుడు పార్టీలకతీతంగా ఇకమత్యంతో ముందుకు సాగాలని పొన్నూరు ముస్లిం యునైటెడ్ సభ్యులు మహమ్మద్ గౌస్ పేర్కొన్నారు. ఆదివారం నెల్లూరు లో కరిగిన ఆంధ్రప్రదేశ్ ముస్లిం ఆత్మీయ సమావేశంలో పొన్నూరు సభ్యులు పలువురు పాల్గొన్నారు. 13 జిల్లాల ముస్లిం ఆత్మీయ కలయిక సమావేశానికి పాల్గొన్న ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ పొన్నూరు సభ్యులు, షేక్ మహమ్మద్ గౌస్, షేక్ మెమన్ బాషా, షేక్ ముస్తాక్, మాము, సయ్యద్ జాఫర్, షేక్ సలీం, సూఫీ ఇమ్రాన్, ఫారూఖ్, తదితరులు పాల్గొన్నారు.

